ప్రజాశక్తి . శనివారం 24-6-2006



ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ మాధవి

# కాలుష్యం కంటి జబ్బుకు మూలం : డాక్టర్ మాధవి

(ప్రజాశక్తి విలేకరి-ఏలేశ్వరం)

పెరిగిపోతున్న వాతావరణ కాలుష్యం వల్ల నేత్ర సంబంధ వ్యాధులు పెరిగిపోతున్నాయని రాజమండ్రి గౌతమి నేత్రాలయ వైద్యురాలు డాక్టర్ కె.మాధవి అన్నారు. ఆమె శుక్రవారం ఏలేశ్వరం గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో వెంగమాంబ ఇంజనీరింగ్ కంపెనీ వారు ఏర్పాటుచేసిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరంలో సుమారు 500 మందికి వైద్య పరిక్షలు నిర్వహించారు. కళ్లరక్షణకు తీసుకోవకోవలసిన జాగ్రత్తలను ఆమె వివరించారు. వెంగమాంబ ఇంజనీరింగ్ కంపెనీ అధినేత పత్తిపాటి సతీష్ మాట్లాడుతూ గౌతమి నేత్రాలయం ద్వారా సుమారు 34 వేల మంది పసి పిల్లలకు, వృద్ధుల వరకూ కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి కంటి చూపును ప్రసాదించిన డాక్టర్ మాధవి ఏలేశ్వరంలో నేత్ర శిబిరంలో పాల్గొని వైద్య పరిక్షలు నిర్వహించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో గౌతమి నేత్రాలయ ఎగ్జిక్యూటివ్ డైరక్టరు కె.మధు, వెంగమాంబ మేనేజర్ సత్తినేని రాఘవరావు, సర్పంచ్ అలమండ చలచయ్య, వెంగమాంబ సిబ్బందితో పాటు నేత్ర వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

Enadu - 4.7.2006

## ఏడాదికి ఒక్కసారైనా కంటిపరీక్ష

**బొమ్మూరు :** కంటిచూపు విషయంలో బాల్యం నుంచి తగిన శ్రద్ధ చూపించని పక్షంలో అవి దీర్ఘకాలిక వ్యాధిగా పరిణమించే ప్రమాదం ఉందని డాక్టర్ కె.మాధవి చెప్పారు. కనీసం ఏడాదికి ఒకసారైనా ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె సూచించారు. ఆదివారం స్థానిక గౌతమి నేత్రాలయం వద్ద మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మన రాజ్‌కుమార్ మాట్లాడుతూ, ఉచిత వైద్యశిబిరాల నిర్వాహణ సర్వసాధారణంగా మారిన ప్రస్తుత పరిస్థితుల్లో ఉచిత భోజన, వసతి సౌకార్యాలతో ఆపరేషన్‌లు నిర్వహించడం అసాధారణమైన విషయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ అధికారి కె.మధు, కోశాధికారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.